International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.5, Issue-4, April, 2018
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

బాషిపంగు వెంకన్న (ఒయు)
ఎం.ఏ., బి.ఇడి., డి.ఇడి., సెట్
చరవాణి: 7288874881
bashipanguvenkat7235@gmail.com

# దళితచైతన్యం

ఉపోద్ఘాతం:– దళిత వివరణ 'దళిత' అన్న పదం మరాఠీ నుండి తెలుగులోకి వచ్చిన అన్యాదేశీయ పదం.

ఈ పదానికి అర్థం చిల్చబడినా, ఓడించబడిన, అనే అర్థాలు కలవు. ప్రస్తుతం దళితులు అని పిలువబడుతున్న నిమ్నజాతులను పాషండులని అత్య జనులు, ఆది ఆంధ్రులు దళితులు అనే పేరుతో పిలువబడుతున్నారు.

1) దళితులు అంటే ఎవరు?
2) దళిత వాదమంటే ఏమిటి?
3) దళిత సాహిత్యమంటే ఏమిటి?
4) దళితుల అభివృద్ధి ఏమిటి?

అన్న ప్రశ్నలకు సమాధానము ఈ చిన్న ప్రయత్నం.

## 1) దళితులు అంటే ఎవరు?

సాంఘీక, ఆర్థిక, సంస్కృతిక, రాజకీయ దోపిడికి గురి అవుతూ తరతరాలుగా యుగయుగాలుగా అణిచివేయబడి అస్పృశ్యులుగా పరిగణించబడి, నీచ వృత్తులుగా బావింపబడుతున్న వృత్తులు చేస్తూ, ఊరికి దూరంగా వెలివేయబడి, శారీరక శ్రమపై ఆధారపడి బ్రతుకుతూ, తరతరాలుగా విద్యకు వికాసానికి దూరం చేయబడిన వారు దళితులు.

- సమాజాన్ని, చరిత్ర గమనాన్ని దళితుల దృష్టి కోణం నుండి అధ్యయనం చేసే వాదం దళిత వాదం.
- దళితు సంవేదనలు, జీవితానుభవాలను, యదార్థ జీవిత వ్యధార్ద దృశ్యాలను చిత్రించేది దళిత సాహిత్యం..

**లక్షణాలు:–**

అంటరానితనం, సాంఘిక అసమానతలు, మనిషిని మనిషిగా చూడకపోవటం, తరతరాలుగా అణచివేయబడటం, శారీరక శ్రమ ఉండి సమాజ సంపదను పెంచటం దీని లక్షణాలు.

**దళిత కవిత్వం నేపద్యం:–**

ప్రాచీన కాలం నుండే, కుల మతాలను నిరసిస్తూ నూతన సిద్ధాంతాలను ప్రచారం చేశారు.

ద్వైత మతం – మధ్యాచార్యులు
అద్వైత మతం – శంకరాచార్యులు
విశిష్టా ద్వైతం – రామానుజ చార్యులు
శుద్ధా ద్వైతం – వల్లభా చార్యులు

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.5, Issue-4, April, 2018
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

– మహాత్మజ్యోతిబాపూలే 1873 "సత్యశోధక సమాజాన్ని" స్థాపించారు. కుల వ్యవస్థకు సంబంధించిన చారిత్రక భౌతిక వాద సిద్ధాంతాన్ని రూపొందించాడు. ఈయన "గులాంగిరి" "పూజారి తత్వం బయట పడింది" అనే రచనలు చేశాడు.

– పూలే నిర్మించిన భావ జలాన్ని కుల నిర్మూలన మీదుగా 1936లో డా॥ బి.ఆర్. అంబేద్కర్ ముందుకు తీసుకువచ్చాడు. అంబేద్కర్ 1924 మార్చిలో "అస్పృశ్యతా నివారణోద్యమం" ప్రారంభించాడు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జీవితాంతం ఉద్యమించాడు. దళితులకు రాజ్యాంగ పరంగా అనేక హక్కులు అవకాశాలు దక్కడానికి విశేషమైన కృషి చేశాడు. దళితుల్లో చైతన్యాన్ని సంఘటిత శక్తి ప్రేరేపించాడు.

– 1918లో అఖిల భారత దళిత జాతుల సమావేశాలు బొంబాయిలో జరిగాయి. 1958 "బొంబాయి"లో ప్రప్రథమ దళిత రచయితల మహాసభ జరిగింది.

– 1984లో ఉత్తర భారతదేశం కాన్షీరాం బహుజన సమాజవాదాన్ని ప్రచారం చేశాడు. "ఓట్లు మావి –సీట్లు మీవా"? అనే విప్లవాత్మక నినాదం ద్వారా "దళితులకు రాజ్యాధికారం" రావాలన్న దిశను నిర్దేశించాడు.

దళిత వాదం ప్రారంభం:–

తెలుగులో "సంఘాల సంస్కరణోద్యమ" సాహిత్యం నుండి దళితుల అభ్యున్నది గూర్చి రచనలు వస్తున్నప్పటికి ఆంధ్రప్రదేశ్ 1985 నుండే దళిత సాహిత్యోద్యమం ప్రారంభం అయిందని చెప్పవచ్చు.

– 1909 లో "మూలవాంధ్ర పాట"తో దళిత సాహిత్యం ప్రారంభమైంది, ఈ పాట ఆంధ్రభారతి పత్రికలో ముద్రించబడింది.

**దళిత కవిత్వ వివరణ:–**

దళిత కవిత్వానికి ప్రతినిధిగా దళితుల గూర్చి ఎంతో మంది రచనలు చేసినప్పటికి మొట్టమొదటి దళిత కవిగా "జాషువా" నే అంగీకరిస్తున్నారు. దీనికి గల కారణం ఆయన అంబేద్కర్ కీర్తిస్తూ రచనలు చేయడమే.

– సుంకిరెడ్డి నారాయణ రెడ్డి సంపాదకత్వంలో "బహువచనం" (1996)లో వచ్చింది. తెలంగాణ బహుజనవాద తొలి సంకలనమిది. ఈ సంకలనం ద్వారా పగడాల నాగేందర్, అంబటి వెంకన్న, వేముల ఎల్లయ్య ప్రసిద్ధి గాంచినారు. దళిత, బహుజన అస్తిత్వాన్ని నిలబెడుతూ, అగ్రవర్ణ ఆధిపత్యాన్ని దిక్కరిస్తూ రాసిన ఈ సంకలనంలోని కింది కవితలు పాపులర్ అయినవి

ఇంకా వేల కళ్ళల్లో
మీ కుతంత్రాల ఎలుము ఈగదు
చేపనిద్ర నేర్చిన వాళ్ళం
ఇనుప వలలు ఎనబెట్టుకుని వస్తున్నాం – అంబటి వెంకన్న

"నేను అస్పృశ్యున్ని నా ఒళ్ళంతా మట్టివాసన" అన్నాడు
నా బ్రతుకు నిండా వెట్టి వేదన – బొజ్జతారకం (నాలోని గోదావరి రచనలో)

**దళిత వాదం – సాహిత్య నేపథ్యం–**

– క్రీ.శ. 12వ శతాబ్దంలో బసవేశ్వరుడు కులబేదాలపై ధ్వజమెత్తి శివభక్తులందరు సమానమే అన్నాడు

– విష్ణుధర్మ శాస్త్రం అనే గ్రంథం మొట్టమొదటి సారిగా అస్పృశ్యతను గూర్చి తెలిపింది.

– కౌటిల్యుని అర్థశాస్త్రం ఏ కులం వారు గ్రామంలో ఎక్కడెక్కడ ఉండాలో నిర్దేశించింది.

– విష్ణు భక్తుడు పల్నాటి బ్రహ్మనాయుడు "చాపకుడు" విధానాన్ని ఏర్పాటు చేసి "సహపంక్తి భోజనాలకు" నాంది పలికారు.

– మల్లిఖార్జున పండితుడు తన శివతత్వసారంలో "శివభక్తుడు అయిన దళితుడు శివునితో సమానం అని చెప్పబడింది.

– వేమన, వీరబ్రహ్మం, రాయలు, అన్నమయ్య, సిద్ధప్ప మొదలగు ప్రాచీన కవులు దళిత చైతన్యాన్ని తీసుకొచ్చినవారే.

"మాల మాల గాదు మహి మీదనే పొద్దు
వాని మాల యన్న వాడె పో మెనుమవు" – వేమన

"ఏ కులమని నన్నడిగితే
ఏమను చెప్పను లోకులకు, పలుగాకులకు" – సిద్ధప్ప

"పంచముడని నిను కించపరచరని బాధపడకురా కక్కా
తిట్టిన నోరు పొగుడుతున్నప్పుడు వదిలేనురా వాళ్ళ తిక్కా" పోతులూరి వీరబ్రహ్మం

బ్రహ్మదే కాదు భూవినంటరని తనము
అమలు పరిచే ప్రతివాడు అంటరాని వాడే అని అన్నాడు – బోయి భీమన్న

– సకల సామాజిక, రాజకీయ ఉద్యమాలలో ముందు వరుసలో నిలబడి త్యాగాలు చేసి ప్రజలు. దళితులు మార్క్స్ చెప్పినట్లు "పోరాడితే పోయేదేమున్నది – బానిస సంకెళ్ళు తప్ప" అన్న మాటలకు అచ్చమైన ప్రతిరూపం – దళితులు. ఎవరెవరు విరిచి ఏ పేర్లతో గుర్తిస్తారో, దానికి వీరు ఎలా ప్రతిస్పందిస్తారో తెలిపే కవిత–దళిత మెనిఫెస్టో

నన్ను
చదువుకోవద్దన్నావ్
చదివితే నాలుక కోసేయమన్నావ్
వింటే చెవుల్లో
వేడి వేడి సీసపు లోహం పోయమన్నావు

సరే, ఎలుగయితేనేం
నువ్వెంతటి మూర్ఖునివో
నివెంతటి విశాల హృదయునివో
నాకు తెలిసి పోవటమే బాగయింది
నన్ను
చచ్చిన శావల
దహన సంస్కారాలే చూసుకోమన్నావు
సరే, ఎలాగైతేనేం
మీ ప్రాణాలను కూడా ఎలా పాతేయాలో

**దళిత కవిత్వం – నిర్వచనాలు:–**

– సకల సామాజిక, రాజకీయ ఉద్యమాలలో ముందు వరుసలో నిలబడి త్యాగాలు చేసే ప్రజలు దళితులు
– సలంద్ర లక్ష్మీనారాయణ

– ఇవాళ తెలంగాణ కోటి గొంతుల విప్లవ వీణ, ఇవాళ తెలంగాణ నిత్య హింసల నెత్తుటికొన – ఎద్దూరి సుధాకర్.

**దళిత కవిత్వ లక్షనాలు:–**

సాంఘిక, ఆర్థిక, సంస్కృతిక, రాజకీయ, దోపిడి, అణచివేత, వెలివేయటం నీచపు వృత్తులుగా భావించటం, మనుషులు మనుష్యుల్ని మనిషిల చూడకపోవటం అణగదొక్కబడిన చోట బల్లెంలా దూసుకురావడమే దళితవాద లక్షనాలు.

**దళిత కవిత్వం:–**

– గుర్రం జాషువా గారు స్వానుభావంలో అంటారని తనంపై రాసిన కావ్యం – గబ్బిలం

– "కలదంబేద్కరుడు నా సహోదరుడు మాకై అష్టకష్టాలకు బలియై" అంటూ అంబేద్కర్‌ను గబ్బిలంలో కీర్తించాడు.

– జాషువా "స్వప్నకథ"లో కావ్యంలో అంటరాని వారిని ఆదరించే సహృదయులను ప్రశంసించాడు.

కుల మతాలు గీచుకున్న గీతాలు జొచ్చి
పంజరాన గట్టువడను నేను
నికిల లోక మెట్లు నిర్ణయించిన నాకు
తిరుగు లేదు విశ్వనరుడు నేను అన్నాడు

"అనాదిగా సాగుతోంది అనంత సంగ్రామం
అనాథులకు అగర్భ శ్రీనాథూలకూ మధ్య" అని విశ్లేషించిన అనాథులు దళితులే – దాశరథి.

**విమర్శలు:–**

– దళిత కవిత్వం అంటే లలిత్వం కాదు – పి.సి.రాములు మరియు యజమాని ఆయుధాలతో యజమాని సోదాన్ని కులకొట్టగలము. జిల్లా విమర్శన వ్యాసాలు వ్రాశారు.

– దళిత సాహిత్య చరిత్ర విమర్శన గ్రంథంలో పెల్లి శాంసన్ గారు దళిత సాహిత్యం ఒక సముద్రం. అది చేసేవాళ్ళు చూపును బట్టి నిశ్చలంగా కబడుతుంది.

**ముగింపు:–**

తరతరాలుగా అణచివేతకు గురవుతున్న దళితుల ఆవేదననూ ఆందోళనకు, ఆగ్రహానికి అక్షర రూపం దల్చి దళితులను చైతన్యవంతం చేయాలి.

దేశం సుభిక్షంగా ఉండాలంటే పేదవాడిగా వుండకూడదు. దళితుడు విముక్తి కావటం వెనుక దళితోద్ధరణయే కాదు సమాజోద్ధరణము ఉండాలి. ఆది భారతీయుల సాహిత్య మూలాలను వెదికి వెలుగులోకి తేవాల్సిన బాధ్యత దళిత రచయితల, చరిత్రకారుల,సామాజిక శాస్త్రవేత్తలపై ఉంది. మౌఖిక సాహిత్య సంప్రదాయంలోనూ శ్రామిక సాహిత్య రూపాలతోనూ దాగి వున్న దళిత వాస్తావికతను దళితుల దృష్టి కోసం నుండి అన్వేషించి ఆవిష్కరించాల్సిన అవసరం వుంది.

బాషిపంగు వెంకన్న (ఒయు)
ఎం.ఏ., బి.ఇడి., డి.ఇడి., సెట్
చరవాణి: 7288874881
bashipanguvenkat7235@gmail.com